నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## వైఎస్ఆర్ కడప
శుక్రవారం 14 మార్చి 2025 : పేజీలు 8

# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

**క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి ఖచ్చితమైన నివేదికలు ఇవ్వండి**
**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**




కడప ప్రతినిధి – మేజర్ న్యూస్
జిల్లాలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.. అందుకు సంబంధించి పనుల అనుమతులను జాప్యం చేయక సంబంధిత అధికారులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాల్ లో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రెవెన్యూ సదస్సులు, గ్రామ సభలు, పౌర సరఫరాల పంపిణీ తదితరులపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు మిగతా 2పేజీలో

## సాగుతున్న సదరం సర్టిఫికెట్ల పునఃపరిశీలన

## పెద్ద సంఖ్యలో వెలుగు చూస్తున్న బోగస్ సర్టిఫికెట్లు

## డాక్టర్లతో లాలుచీ.. దళారుల చేతివాటం

## ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.20వేల వరకు వసూలు

## కడప జీజీహెచ్‌లో బహిరంగంగానే దందా

## వసూళ్ళలో కీలకంగా వ్యవహరిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

# సదరంలో.. దళారుల దందా..



కడప బ్యూరో – మేజర్‌న్యూస్
బోగస్ సదరమ్ సర్టిఫికెట్లపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేస్తోంది. నకిలీలను ఏరివేసి నిజమైన లబ్ధిదారులకు మాత్రమే పెన్షన్‌లు అందిచాలన్న సంకల్పంతో జనవరి 1 నుంచి ఏప్రిల్ చివరి వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా సదరమ్ సర్టిఫికెట్లపై, వృద్ధాప్య ఫెన్షన్ల పై జిల్లా యంత్రాంగం సర్వే నిర్వహిస్తోంది. కడప జీజీహెచ్, ప్రొద్దుటూరులోని జిల్లా ఆసుపత్రులలో పెన్షన్ పొందుతున్న దివ్యాంగులకు పరీక్షలు కొనసాగుతున్నాయి. అయితే ఇందులో కూడా దళారులు రంగ ప్రవేశం చేశారు. డాక్టర్లతో లాలుచీ పెట్టుకుని ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.10 నుంచి 20 వేల వరకు వసూలు చేస్తున్నారు. నకిలీలకు అధికార ముద్ర వేస్తున్నారు. జిల్లా ఆసుపత్రి రిమ్స్‌లో ఈ తతంగం బహిరంగంగానే సాగుతోంది. నలుగురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఇందులో కీలకంగా వ్యవహరిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. కొందరు వైద్యులు కూడా వారి సిఫార్సులకే తలూపుతూ జేబులు నింపుకుంటున్నారు.



వార్త 2పేజీలో

## ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి



మిగతా 3పేజీలో

## గొంతు కోసి బంగారు సరుడు తీసుకెళ్లిన దుండగుడు

వార్త 2పేజీలో



# హోలీ.. రంగోలి



## నేడు హోలీ పర్వదినం ,హెూళీ సంబరాలు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా నేడు హోలీ పండుగ అంబారాన్ని తాకనున్నాయి. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని అర్థం. హోలీని హోలీకా పూర్ణిమగా కూడా వ్యవహరిస్తారు.ఏటా పాల్గొనమాసంలో పౌర్ణమి రోజున వచ్చే ఈ పండుగను హోలీ కాముని పున్నమి డోలికోత్సవం మని కూడా అంటారు.ఈ పండుగ పుట్టు పూర్వోత్తరాల గురించి పురాణాలలో విభిన్న గాథలు ప్రచారంలో ఉన్నాయి. రాక్షసులకు రాజైన మిగతా 4పేజీలో

ప్రారంభోత్సవ ఆహ్వానం
ప్రారంభం తేది : 14-03-2025




వేదాంత హాస్పిటల్
అక్కాయపల్లె పార్క్ ఎదురుగా, అక్కాయపల్లె, కడప
ఫోన్ : 08562-256789, సెల్ : +919849956202
World Class Health Care Services Now Available in Kadapa with our Senior Doctors

డా॥ యన్. శ్రావణ్ కుమార్ రెడ్డి
MBBS, M.D.,DM
కార్డియాలజి (మణిపాల్)
ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు

డా॥ యస్. క్రాంతి కుమార్
MBBS, M.Ch.,
న్యూరో సర్జరీ (నిమ్స్)
ప్రముఖ న్యూరో సర్జరి నిపుణులు

డా॥ దినేష్ కుమార్ రెడ్డి
MBBS, MS., DrNB
కిడ్నీ మరియు మూత్ర సంబంధిత వ్యాధి నిపుణులు మరియు ల్యాపరోస్కొపిక్

డా॥ కె. అశోక్ కుమార్
M.B.B.S. MD.
గుండె శస్త్ర చికిత్స స్పెషలిస్ట్

డా॥ పి. శివ శంకర్
PT
న్యూరో ఫిజియోథెరపిస్ట్

# మైదుకూరు జడ్పిహెచ్ఎస్ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం




**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు జడ్పిహెచ్ఎస్ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జడ్పిహెచ్ఎస్ పలుగురాళ్ళ పల్లి హెడ్మాస్టర్ బండి సత్య నారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బండి సత్య నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల ఆరోగ్యంగా ఉండాలని, పరీక్ష కేంద్రానికి 8.30 గంటలకు చేరుకోవాలని, భయం లేకుండా పరీక్షలు రాయాలని, బాగా కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ గోశెట్టి రామమోహన్,సీనియర్ ఉపాద్యాయులు లింగాల సూర్యనారా యణ రెడ్డి,ఆవుల శ్రీనివాసులు,తవ్వా ఓబుల్ రెడ్డి,గుండా పద్మనాభయ్య, మీసాల మునేయ్య, కె.ఆనంద్ రావు,మూడే సురేంద్ర నాయక్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నవని వాటికి సంబంధించి అనుమతులు మంజూరు చేయడంలో అధికారులు ఎలాంటి జాప్యానికి తావివ్వక వెంటనే దరకాస్తును పరిశీలించి నియమనిబంధనలను పాటిస్తూ, జాగ్రత్తగా, పారదర్శకంగా మంజూరుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత తహసీల్దార్ వద్దకు వచ్చిన దరకాస్తును 2 రోజుల్లో క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ఆర్డీవోలకు పంపాలని, వారు 24 గంటల్లో పరిశీలించి నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. సకాలంలో అనుమతులు ఇవ్వక జాప్యం చేసి అక్రమ మైనింగ్ కు ఆస్కారం ఇవ్వవద్దన్నారు. అలాగే వచ్చిన దరకాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవునా? లేదా కాదా? అన్న విషయాన్ని దరకాస్తుకు క్లుప్తంగా సమాధానం ఇవ్వాలని అన్నారు. గ్రామస్తులు, ప్రజలు, మరి ఎవరైనా పనులలో అభ్యంతరాలు చేస్తే వారితో మాట్లాడి లోటుపాట్లను, సమస్యలను పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు, గ్రామ సభల్లో వచ్చిన దరకాస్తులకు వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ సమస్యల పై వచ్చిన దరకాస్తులపై క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి ముందుగా అది ప్రభుత్వ భూమి లేక ప్రైవేటు భూమియా గుర్తించి, ఎంత విస్తీర్ణంలో ఉందని తదితరుల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఇతర సమస్యల పై వచ్చిన దరకాస్తులను కూడా అధికారులు దరకాస్తుదారుని వద్దకే వెళ్లి వారితో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకొని పారదర్శకంగా, దరకాస్తుదారుడు సంతృప్తి చెందేలా సామాధానపరచాలని అన్నారు. వారి నుండి మంచి స్పందనను పొంది తెలపాలన్నారు. అధికారులు తరచూ క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి ప్రజల వద్ద నుండి మంచి స్పందనతో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలన్నారు. జిల్లాలో పౌర సరఫరాల అంశంలో వంట గ్యాస్ పంపిణీ, నిత్యావసర వస్తువుల పంపిణీ, తుకాల వ్యత్యాసం, వస్తువుల లోడింగ్, ఆన్లోడింగ్, స్టాక్ వెరైఫికేషన్, తరచు తనిఖీలు తదితరులపై వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు, ఆదేశాలను జారీచేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, కడప,బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్, చిన్నయ్య, సాయిశ్రీ, మైన్స్ శాఖ డిడి సూర్యచంద్రరావు, ఇర్రిగేషన్ ఎస్ ఈ వెంకట్రామయ్య, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలలో పోలీసుల తనిఖీలు



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప నగరంలోని ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్‌లలో గురువారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలను పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా ఎస్పీ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నగరంలోని ఆర్.టి.సి బస్ స్టాండ్, మేకల దొడ్డి, తదితర ప్రాంతాల్లోని ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లు, ప్రముఖ ఆన్ లైన్ మార్కెటింగ్ కంపెనీల గోడౌన్ లలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా కు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్సిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి, ఎస్.ఐ మల్లిఖార్జున రెడ్డి, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# సదరంలో దళారుల దందా

జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో బోగస్ సదరం సర్టిఫికేట్లు ఉన్నాయి. ఈ విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి కలెక్టర్ల సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బోగస్ లబ్ధిదారుల పనిపట్టాలని సంకల్పించింది. స్పెషల్ డ్రైవ్‌గా సదరం పై విచారణ చేపట్టాలని నిర్ణయించింది. కొత్త సంవత్సరం జనవరి 1 నుండి సదరమ్ సర్టిఫికేట్ల జారీ ప్రక్రియను పూర్తిగా నిలిపివేసింది. ఈనేపథ్యంలో సదరమ్ స్లాట్ బుకింగ్, సదరమ్ పరీక్షలు, క్యాంపులు జిల్లావ్యాప్తంగా నిలిచిపోయాయి. సర్టిఫికేట్లలో సవరణలు, తొలగింపు వంటి వాటిని కూడా తాత్కాలికంగా ఆపేశారు. ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియ పెన్షన్ దారుల ఇళ్ళవద్దనే జరగనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆమేరకు నోటీసులు కూడా జారీ చేసింది. మండల సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది విచారణకు లబ్దిదారులను హాజరు కావాలని కోరినా చాలా మంది తప్పించుకు తిరుగుతున్నారు. వారికి జనవరిలో, ఫిబ్రవరిలో రెండు పర్యాయాలు నోటీసులు ఇచ్చారు. కానీ లబ్దిదారులు హాజరు కాలేదు. దీంతో ఇప్పటికే కొంత మందికి పెన్షన్లను నిలిపివేశారు. మిగిలిన సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి ఒక్కరు పరీక్షలకు హాజరు కావాలని స్పష్టం చేసింది. వారికి కడప జీజీహెచ్, ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో తేదీలను కేటాయించింది. ఆమేరకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే డాక్టర్లతో పరీక్షలు నిర్వహిస్తోంది. దీంతో పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందని, నకిలీలకు చెక్ చెప్పవచ్చని అంతా భావించారు. కానీ ఇక్కడా దళారులు రంగ ప్రవేశం చేశారు. కొంత మంది డాక్టర్లను తమకు అనుకూలంగా దారిలోకి తెచ్చుకుని నకిలీలకు రాజముద్ర వేయించే పని మొదలు పెట్టారు. నకిలీలను గుర్తించి వారి వద్ద నుంచి ఒక్క సర్టిఫికెట్‌కు రూ.10వేల నుంచి రూ.20వేల వసూలు చేస్తున్నారు. జీజీహెచ్‌లో పని చేసే నలుగురు ఔట్ సోర్సింగ్ సిబ్బంది కీలకంగా వ్యవహరిస్తూ ఈ వసూళ్ళు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రి ఆవరణంలోనే బహిరంగంగానే వసూళ్ళకు పాల్పడుతున్నారు. డాక్టర్లకు కమీషన్ ఇవ్వాల్సిందేనని మొండిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం రద్దయితే తిరిగి పెన్షన్‌లు పొందే అవకాశం లేదని గ్రహించిన బోగస్ సర్టిఫికెట్‌దారులు దళారులు అడిగినంత ముట్టచెప్పి వారి సదరం రద్దు కాకుండా చూసుకుంటున్నారు. నేరుగా లబ్ధిదారులను పరీక్షల పేరుతో డాక్టర్ల వద్దకు తీసుకెళ్లడం దివ్యాంగపటుత్వ శాతం వారు కోరినంత నమోదు చేసి పంపుతున్నట్లు ఆరోపణలు వినిపస్తున్నాయి. తద్వారా ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు. కాగా ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్ స్కీమ్ కింద 18 రకాల పెన్షన్లను ప్రభుత్వం అందజేస్తోంది. కడప జిల్లాలో 2,58,294 మంది ఫెన్షన్ లబ్దిదారులకు ప్రతినెలా రూ.110.66 కోట్ల మేర అధికారులు పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతినెలా 1వతేదీన ఫెన్షన్ లను పంపిణీచేస్తుండగా ఆరోజు ఆదివారం లేదా పండగ సెలవు వచ్చినా ముందు రోజున 30, 31 వతేదీన పంపిణీ చేస్తున్నారు. ఇదిలాఉండగా వైసీపీ ప్రభుత్వహయాంలో ఫెన్షన్ల పంపిణీలో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయి. అనర్హులకు పెద్దపీట వేస్తూ జిల్లా అధికారులు ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడిచారు. ప్రస్తుతం జిల్లా మొత్తంగా బోగస్ ఫెన్షన్లపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి వెరిఫికేషన్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇటీవల పైలట్ ప్రాజెక్టు కింద చాపాడు మండలం లక్ష్మిపేట సచివాలయాన్ని యూనిట్ గా తీసుకుని వాటి పరిధిలోని ఇంటింటికి వెళ్లి పింఛనుదారులను స్వయంగా పరిశీలన చేపట్టారు. సర్వేలో బోగస్ పెన్షన్ దారులు బయటపడ్డారు. రాష్ట్రవ్యాప్త సర్వేలో భారీగానే బోగస్ సర్టిఫికెట్లు వెలుగు చూశాయి. ప్రతి 10వేల మందిలో 500 మంది అనర్హులే. దీంతో ప్రతి పెన్షన్ జిల్లా కలెక్టర్లు వెరిఫై చేయాలని గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా సదరమ్ సర్టిఫికేట్ల ద్వారా వికలాంగులకు, కిడ్నీ రోగులకు రూ. 10వేలు చొప్పున అందజేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వహయాంలో భారీ ఎత్తున నకిలీ సర్టిఫికేట్లు సృష్టించి బోగస్ లబ్దిదారులు నగదును స్వాహాచేస్తున్నారు. అసలు లబ్దిదారులకు ఈఫలాలు అందని పరిస్థితి నెలకొంది.

**5వేలకు పైగా ఇప్పటికే రద్దు...**

ఇప్పటి వరకు జిల్లాలో 5వేలకుపై పెన్షన్లు రద్దయ్యాయి. మొదటి విడతగా 2024 జూలై 5 నుంచి 25 తేదీ వరకు మొదటి విడత విచారణ చేపట్టింది. పొరుగు జిల్లాల నుంచి సదరం సర్టిఫికెట్లు పొందిన 3436 మందికి నోటీసులు జారీ చేసింది. మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఆ వివరాలను ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు పంపించారు. ఏపీ వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలో కడప రిమ్స్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో డాక్టర్ల కమిటీ సదరం సర్టిఫికెట్లను పునః పరిశీలించింది. ఈ పరిశీలనకు హాజరైన వాటిలో 1063 మంది బోగస్ సదరం సర్టిఫికెట్ పొందినట్లు అధికారులు నిర్ధారించి వారికి సెప్టెంబర్ నెల పెన్షన్ నిలిపి వేశారు. అయితే నోటీసులు పొందిన 2,400 మంది విచారణకు హాజరు కాకపోవడంతో అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. 2024 సెప్టెంబర్ లో మరోసారి సర్టిఫికట్ పునఃపరిశీలన చేశారు. కానీ చాలామంది హాజరు కాలేదు. మూడవసారి ఈ ఏడాది జనవరిలో కొంత మందికి నోటీసులు జారీ చేశారు. కానీ ఎక్కువ మంది డాక్టర్ల పరీక్షలకు హాజరు కాలేదు. దీంతో మరో 2వేల వరకు పెన్షన్లు రద్దయ్యాయి. ప్రస్తుతం పూర్తి స్థాయి పరిశీలన సాగుతోంది. ఏప్రిల్ చివరి వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగనుంది. జిల్లాకు చెందిన చాలా మంది గుంటూరు, ప్రకాశం జిల్లాలోని పిడుగురాళ్ల దొనకొండ, వినుకొండ, ఒంగోలు, గుంటూరు ప్రాంతాల నుంచి భారీ ఎత్తున అంగవైకల్య సర్టిఫికెట్లను తెచ్చుకున్నారు. ఈక్రమంలో బోగస్ పెన్షన్లతో రాష్ట్ర ప్రభుత్వంపై వందల కోట్ల భారం పడుతోంది. నిజమైన లబ్దిదారుల కోసం ఎన్ని కోట్లయినా భరించేందుకు సిద్ధంగా ఉన్నా రాష్ట్ర సర్కార్ బోగస్ పెన్షన్లను ఏరివేయాలని నిర్ణయించింది.

# ముందస్తుగా కళాశాలలో హెూళీ సంబరాలు

**పులివెందుల, మేజర్ న్యూస్ :** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు హెూళీ సంబరాలు విద్యార్థినులు ఉత్సాహంగా జరుపుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు తెలిపారు. కళాశాల ప్రాంగణమంతా రకరకాల రంగులతో నిండిపోయింది విద్యార్థినులు నృత్య కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ "హెూళీ పండుగ సంబరాలు విద్యార్థుల్లో ఏకతా భావాన్ని పెంచుతాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.సి.బాలనారాయణ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# గొంతు కోసి బంగారు సరుడు తీసుకెళ్లిన దుండగుడు

## గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.

**కమలాపురం మేజర్‌న్యూస్ :** నగరంలోని గిడ్డంగి వీధి లో నివాసం ఉంటున్న కరంగూడి లక్ష్మీదేవి పై అదే వీధిలో నివాసం ఉన్న నవీన్ అనే యువకుడు కంట్లో కారం చల్లి కత్తితో దాడి చేసి బంగారు సరుడుతీసుకెళ్లిన సంఘటన. గురువారం చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు ఇచ్చిన వివరాల మేరకు కారం గుడి లక్ష్మీదేవి ఒంటరిగా ఉన్న విషయం తెలుసుకొని ఇదే అదునుగా ఇంట్లో దూరి కంట్లో కారం పొడి చల్లి గొంతు కోసి పది తులాల బంగారు సరుడు దుండగుడు తీసుకెళ్లాడు ఈ సందర్భంలో. మహిళ పై ముక్కు. మెడ. పలుచోట్ల కత్తితో దాడి చేశాడు. తీవ్ర రక్త స్రావంతో పడి ఉన్న క్షతగాత్రురాలిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అందించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప నగరంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు నిందితుని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు నవీన్ అనే యువకుడు .బంగారు కావాలని ఇస్తే ఏమీ చేయను ఇవ్వకపోతే చంపేస్తానని నాపై దాడి చేశాడని బాధితురాలు తెలిపారు బాధితురాలి భర్త శేఖర్ రెడ్డి కమలాపురం నగర పంచాయతీ కార్యాలయంలో పంపు ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు . ఈ విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నరు. కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా సిఐ రోషన్ మాట్లాడుతూ నవీన్ అనే యువకుడు లక్ష్మీదేవిని మహిళ ఒంటరిగా ఉన్న విషయం గమనించి ఇంట్లోకి చొరబడి కంట్లో కారం చల్లి కత్తితో దాడి చేశారని నగదు బంగారు కూడా తీసుకెళ్లినట్లు బాధ్యతలు తెలిపారని ఈ విషయమై కేసు నమోదు చేసి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు .

# మొల్ల గొప్ప కవియిత్రి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుక



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** సరళమైన తెలుగు భాషలో రామాయణం రచించి సమాజానికి అందించిన గొప్ప కవియత్రి మొల్లమాంబ అని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన శ్రీ మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాహితీవేత్త నరాల రామారెడ్డి, మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు డా. విద్వాన్ గానుగపెంట హనుమంత రావు హాజరుకాగా జిల్లా పోలీస్ అధికారి అశోక్ కుమార్, డిఆర్ ఓ విశ్వేశ్వరనాయుడు ,ఇరత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... రామాయణ మహా గ్రంథాన్ని పలువురు వివిధ భాషలలో రచించారని.. అయితే వాల్మీకీ లాంటి మహనీయులు రచించిన రామాయణ గ్రంథాలను ఆధారం చేసుకుని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే తెలుగు బాషలో మొల్ల రామాయణాన్ని సరళంగా రాయడం గర్వించదగ్గ విషయమన్నారు. వైయస్సార్ జిల్లా బద్వేలు వద్ద గల గోపవరం గ్రామానికి చెందిన మొల్ల రామాయణాన్ని అతి తక్కువ పద్య గద్యాలతో అత్యంత సులువమైన శైలిలో తనదైన ముద్రతో రచించి నాటి పండిత పామరుల ప్రశంసలు పొందారన్నారు. మానవీయ విలువలకు ప్రాధాన్యతనిస్తూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు వివక్షతకు వ్యతిరేకంగా తన రచనలు చేశారని కొనియాడారు.తొలి తెలుగు రచయిత్రిగా చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని మొల్ల పదులపరుచుకున్నారని అన్నారు. మొల్ల జయంతి ఉత్సవాల్లో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథులతో కలిసి మొల్లమాంబ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,బీసీ వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి, జడ్పీ సీఈఓ ఓబులమ్మ,సిపిఓ హాజరతయ్య, మొల్ల సాహితీ పీఠం సభ్యులు, బీసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన రాజుపాళెం పెట్రోల్ బంకు వద్ద ద్విచక్ర వాహనాలుఢీకొనిగాదెగూడూరు గ్రామానికి చెందిన సుంకు ప్రసాద్(56) అను వ్యక్తి గురువారంమృతి చెందినట్లు రాజుపాళెంఎస్ఐ వెంకటరమణ తెలిపారు మృతుడి భార్య సుంకుమల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు సుంకు ప్రసాద్ ద్విచక్ర వాహనంలో ప్రొద్దుటూరు పట్టణానికి వెళ్తుండగా రాజుపాళెం పెట్రోల్ బంకు వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం తగిలి కింద పడిపోయారన్నారు చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో సుంకు ప్రసాదు మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు ఇదే మండలం టంగుటూరు గ్రామానికి చెందిన కాసా వెంకటసుబ్బారెడ్డి ద్విచక్ర వాహనంలో ప్రొద్దుటూరు వైపు నుండి వెంగళాయపల్లె గ్రామానికి వెళుతూ అతివేగం అజాగ్రత్తగా పెట్రోల్ బంకు వైపుకు ద్విచక్ర వాహనాన్ని మరల్చగా ఈ సంఘటన చోటుచేసుకుందన్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

# 16న కడపలో మాజీ సైనికుల భారీ ర్యాలీ

**కడప - మేజర్‌న్యూస్ :** మాజీ సైనికులు చేసిన సేవలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి ఈ నెల 16న స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మాజీ సైనికుల భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా సైనిక సంక్షేమశాఖాధికారి యం.డి.రజాక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యక్ష సేవలు, సంక్షేమ పథకాలు, వితంతువుల గౌరవం, ఆర్థిక సహాయం, వైద్య, ఆరోగ్యసేవలు, పింఛన్, భూ సమస్యలు, విద్యా అవకాశాలు, వైకల్య పింఛన్, సీఎస్డీ సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం, సేవలను అందించాలన్న ఉద్దేశ్యం తో ఈ సైనికుల ర్యాలీని నిర్వహించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ ర్యాలీలో గ్రీవెన్స్ పరిష్కారం స్టాళ్లు ఏర్పాటు చేయబడతాయి, పింఛన్ సంబంధిత సమస్యలు, వైకల్య పింఛన్, కుటుంబ పింఛన్, పెండింగ్ అరియర్స్ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి. సంబంధిత సమస్యలను తక్షణ పరిష్కారం చూపబడతాయి. ఉమ్మడి జిల్లాలోని మాజీ సైనికులు, వీరనారీమణులు వారి కుటుంబ సభ్యులు ఈ ర్యాలీకి హాజరై విలువైన సలహాలు, సూచనలు పొంది తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లాల జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో కోరారు.

# ఆర్టీసీ బస్టాండు పరిసరాలను శుభ్రం చేసిన వలంటీర్లు

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** జాతీయ సేవా పథకం ప్రాంతీయ సంచాలకులు హైదరాబాద్ వారి ఆదేశానుసారం యోగివే మన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో 'ఒకరోజు సామూహిక పరిశుభ్రతా కార్యక్రమం' నిర్వహించారు. నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 200 మంది బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేశారు. అక్కడ ఉండే 150 కిలోల ప్లాస్టిక్ పేపర్లు, చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం యువ అధికారి సైదా నాయక్ విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవాగుణం కలిగి ఉండాలని, సమాజం పట్ల బాధ్యతలు కలిగి ఉండాలని తెలిపారు. వారు నిర్వర్తించాల్సిన విధులను గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటించాలని సమాజంలో స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించాలన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ఎన్. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రి శాఖ సహకారంతో ప్రతి ఏటా ఒక పబ్లిక్ ప్లేస్ లో సామూహిక స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నామని ఈ సంవత్సరం ఆర్టీసీ బస్టాండ్లో చేపట్టామన్నారు. విద్యార్థులు స్వచ్ఛతా కార్యక్రమంలో విరివిగా పాల్గొంటున్న ఇతరులను భాగస్వామ్యం చేయాలన్నారు.




యువత ద్వారానే ఏదైనా సాధ్యమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువత అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని యువత ద్వారానే వికశిత భారత్ సాధ్యమవుతుందని తరచుగా చెబుతుంటాడని ఆ విషయాలు గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. బస్టాండ్ లో ఒకరోజు సామూహిక స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించడాన్ని ఆర్టీసీ అధికారులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను, యన్ యస్ యస్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు విజయ్ కుమార్, అనంతలక్ష్మి, కళాశాల పరిపాలన అధికారి శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# సామూహిక పరిశుభ్రతలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు

**వై.వి.యు.పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** జాతీయ సేవా పథకం ప్రాంతీయ సంచాలకులు హైదరాబాద్ వారి ఆదేశానుసారం, యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో 'ఒకరోజు సామూహిక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ఎన్ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు 200 మంది బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేశారు. అక్కడ ఉండే 150 కిలోల ప్లాస్టిక్ పేపర్లు, చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం యువ అధికారి సైదా నాయక్ విచ్చేసి ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్‌లను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ ఎస్. ఎస్. వాలంటీర్లు సేవా గుణం కలిగి ఉండాలని, సమాజం పట్ల బాధ్యతలు కలిగి ఉండాలని తెలిపారు. వారు నిర్వర్తించాల్సిన విధులను గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటించాలని సమాజంలో స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించాలన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ఎన్. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రి శాఖ సహకారంతో ప్రతి ఏటా ఒక పబ్లిక్ ప్లేస్ లో సామూహిక స్వచ్ఛత



కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నామని, ఈ సంవత్సరం ఆర్టీసీ బస్టాండ్ లో చేపట్టామన్నారు. విద్యార్థులు స్వచ్ఛత కార్యక్రమంలో విరివిగా పాల్గొంటున్నా, ఇతరులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు విజయ్ కుమార్, అనంతలక్ష్మి, కళాశాల పరిపాలన అధికారి శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో పిఠాపురం సభకు భయలు దేరిన జనసైనికులు

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పీఠాపురంలో జరిగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వేంపల్లి నుంచి బస్సులు, కార్లు, సుమోల్లో బయలుదేరి వెళ్లారు. ముందుగా వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ పిఠాపురం సభను జయప్రదం చేయాలనే ఉద్దేశ్యంతో జన సమీకరణ చేశామని చెప్పారు. ఇందులో భాగంగా సుమారు 150 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొంటున్నట్లు చెప్పారు,పెద్ద ఎత్తున జై పవన్ కళ్యాణ్, జై జనసేన అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లిఖార్జున, ఉమర్, పోలిశెట్టి సాయి కుమార్, ప్రసాద్, అబ్దుల్, మహబూబ్ బాషా, మహేష్, మురళీ, సంపత్, అయ్యవారు,




వి.హరినాథ్, సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వ్యతిరేకత - సమాజంలో దాని ప్రభావంపై అవగాహన

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందులలోని లయోలా డిగ్రీ కళాశాల లో ఈగేలెక్లబ్‌లో మాదకద్రవ్యాల వ్యతిరేకత మరియు సమాజంలో దాని ప్రభావంపై అవగాహన కార్యక్రమం విద్యార్థులు తమ జీవితాన్ని ఎలా నాశనం చేసుకుంటున్నారు మరియు మెరుగైన జీవితాన్ని ఎలా గడపాలి అనే దానిపై లయోలా డిగ్రీ కళాశా వైయస్ఆర్ ఆర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎల్ జోజి రెడ్డి ప్రసంగించారు. ముఖ్య అతిథి డాక్టర్ వై జి హర్ష వర్ధన్ రెడ్డి (జనరల్ మెడిసిన్) మాదకద్రవ్యాల వ్యసనం దాని కారణాలు మరియు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు.




వ్యసనాన్ని ఎలా అధిగమించాలి మరియు దాని ప్రక్రియ స్పష్టంగా ఉంది. పోలీసు శాఖ నుంచి ఎస్సై విష్ణు నారాయణ మరియు అతని బృందం మాదకద్రవ్యాలను ఉపయోగించడం వల్ల కలిగే పరిణామాలు మరియు దాని నేరం మరియు శిక్షను వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆంటోనీ స్వామి, అధ్యాపకులు మరియు ఈగేలెక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో.. పది పరీక్షలు

**పరీక్షలు ఈ నెల 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు – జిల్లాలో 27,800 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు**

**ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు – జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప ప్రతినిధి – మేజర్ న్యూస్:** ఈ నెల 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరుగు పదవ తరగతి పరీక్షలు పకడ్బందీ భద్రత తో, ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాల్ నందు పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ అథితిసింగ్‌తో కలసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరుగు పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు నిర్వహించడం జరుగుతుందని అందుకు కట్టుదిట్టమైన పకడ్బందీ భద్రతతో, ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహిన జరగాలన్నారు. జిల్లాలో 161 పరీక్షా కేంద్రాలలో 14,330 మంది బాలురు, 13,470 మంది బాలికలు మొత్తం 27,800 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ భద్రతను కల్పించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ , ఇతర ఉన్నత అధికారులతో సహా ఇతర సిబ్బంది ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు వెంట తీసుకువెళ్లారాదన్నారు. పోలీస్ సిబ్బంది ముందస్తుగానే తనిఖీ చేయాలన్నారు. ఎక్కడ మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలన్నారు. అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, లైట్ లు, ఫాన్స్, ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులకు అంతరాయం కలుగకుండా ఆర్టీసీ బస్సు సర్వీసు లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పోస్టల్ శాఖవారు పరీక్షా పత్రాలను పరీక్షా కేంద్రాలకు భద్రత తో అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షల సమయంలో ఆయా ఆర్డీవోలు, తహసీల్దార్‌లు విజిట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప,బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్, చిన్నయ్య, సాయిశ్రీ, తహసీల్దార్ లు, విద్యా శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హోలీ ... రంగోలి

((మొదటి పేజీ తరువాయి)

హిరణ్య కశ్యపుడు, చాలాకాలం తపస్సు చేసి తనను చంపడం ఇతరులకు దాదాపు అసాధ్యమయ్యేలా బ్రహ్మచే వరం పొందాడు. ఇతడిని పగలు లేదా రాత్రి సమయంలో ఇంటి లోపల లేదో బయట భూమిపైనా లేదా ఆకాశంలో మనసుల వలన జంతువుల వలన అస్త్రసేత్రాలతోనూ చావులేకుండా వరాన్ని పొందాడు.దాంతో అతడికి దురహంకారం పెరిగి స్వర్గం భూమిపై దాడి చేశాడు. ప్రజలు దేవుళ్లను ఆరాధించడం మాని తనను మాత్రమే పూజించాలి అని ఆజ్ఞాపించాడు.దీనికి విరుద్ధంగా హిరణ్యకశిపుడు పుత్రుడైన ప్రహ్లాదుడు. భగవంతుడైన విష్ణువుకు భక్తుడు.హిరణ్యకశిపుడు పలుమార్లు బెదిరించినప్పటికీ, ప్రహ్లాదుడు భగవంతుడు అయిన విష్ణువుని ప్రార్థించేవాడు.ఇతడు నోట్లో విషయం పోస్తే అది అమృతంగా మారింది.ఏనుగుల చే తొక్కించమని ఆదేశించిన అతనికి ఎటువంటి హాని జరగలేదు.ఆకలితో ఉన్న విష సర్పాలు ఉన్న గదిలో ఇచ్చినప్పటికీ జీవించగలిగాడు.హిరణ్యకశివుడు తన కొడుకును చంపాలని చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.చివరిగా ప్రహ్లాదుని హిరణ్యకశపుడి డి యొక్క సోదరి అయినా హోలీ కా ఒడిలో చితిలో కూర్చోవాలని ఆజ్ఞాపించాడు.ఎందుకంటే మంటల నుండి రక్షించే శాలువాను ఆమె ధరించడం వలన ఆమెకు ఎలాంటి హాని జరగదని అలా ఆదేశించాడు.ప్రహ్లాదుడు తన తండ్రి ఆదేశాలను వెంటనే అంగీకరించి. తనను రక్షించమని విష్ణువును వేడుకుంటాడు.మంటలు మొదలైనప్పుడు అందరూ చూస్తుండగానే హోళికా శాలువా ఎగిరి పోవడం వలన ఆమె దహనం అవుతుంది.ఆ శాలువా ప్రహ్లాదుడిని కప్పడం వలన అతడికి ఎటువంటి హాని జరగదు. హోలీకా మంటలు కాలిపోవడం వల్ల మనం హోలీ పండుగను జరుపుకుంటున్నామంటారు. భగవంతుడైన కృష్ణుడు గోపికలతో తన చేష్టల ద్వారా ఈ పండుగ ప్రసిద్ధికి ఎక్కేలా చేశాడని ఓ నమ్మకం. కృష్ణుడు తన తల్లితో తన నల్లని శరీర రంగు రాధా శరీర రంగు మధ్య వ్యత్యాసం గురించి ఫిర్యాదు చేశాడని నమ్ముతారు. కృష్ణుడి తల్లి రాధ యొక్క ముఖానికి రంగు పూయాలనే నిర్ణయించుకుంది. అధికారికంగా ఈ ఉత్సవాలు వసంత రుతువులు అంటే ప్రేమ వికసించే మాసంలో జరుపుకుంటారు. కామదేవుని యొక్క భార్య రతి కోరిక మేరకు శివుడు కామదేవుని దురల బతికిస్తాడు. కానీ భౌతిక కామం కంటే నిజమైన ఉద్రేకపూరిత ప్రేమ ఆధ్యాత్మికతను తెలియజేసి మానసిక ప్రతిరూపంగా మాత్రమే బ్రతికిస్తాడు. ఈ సంఘటన వలన హోలీ రోజున భోగి మంటలు వేసి ఘనంగా జరుపుకుంటారు.హోలీ విశ్వవ్యాప్తంగా ప్రకాశించే పండుగ ఈ పండుగ రోజున తేజం యొక్క వివిధ తరంగాలు విశ్వవిస్తంగా పయనిస్తాయి .అక్కడ వివిధ రంగులు ఉత్పత్తి అయ్యే వృద్ధి పొంది వాతావరణంలో దాతువు పూర్తి సంపూర్ణ ధర్మాన్ని కలిగి ఉంటాయి. నారాయణసా చరిత్ర ఆధారంగా జరుపుకునే పండుగ హోలీ. చిన్న పెద్ద తేడా లేకుండా సంతోషంగా గడిపే రోజుది. పెద్దలు ,వృద్ధులు ,సైతం తమ వయసును మరిచిపోయి పిల్లల్లా ...యువకుల్లాగా ...మారి రంగులు చల్లుకుంటూ ...కేకలు వేసుకుంటూ ..కలిసిపోయే సంబరం. తెలుగు రాష్ట్రాలలో ఉత్సాహంగా ,ఉల్లాసంగా ఆడుకునే రంగుల కేలి మహిళలు సైతం హ్యాపీగా పాల్గొని ఈ రంగుల ఉత్సవం మనసులను మనుషులను కలిపే వారదే. అని చెప్పవచ్చును.

# ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు..!

**ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు**

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నందు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్లు ఇష్టానుసారంగా నడిరోడ్డుపై బస్సులను అడ్డంగా నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. వారిని నివారించేందుకు పోలీస్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో ప్రైవేటు బస్సులను ఇష్టానుసారంగా నిలపడం పట్ల ఇదేమి దౌర్భాగ్యమని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలకు వెళితే బద్వేలు నుంచి హైదరాబాద్ బెంగళూరు విజయవాడకు ప్రయాణికులను చేరవేసేందుకు ప్రైవేటు బస్సులు అత్యధికంగా నడుపుతున్నారు. రాత్రి 7 అయినప్పటి నుంచి దాదాపుగా 20 నుంచి 30 ప్రైవేటు బస్సులు ఒకదాని వెంబడి ఒకటి బస్సులు రావడంతో తమ తమ ప్రధాన నగరాలకు వెళ్లేందుకు ప్రయాణికులు నాలుగు రోడ్ల కూడలి ఐదుకు రోడ్డు నందు వేచి ఉండడంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు నిర్వాహకులు ప్రయాణికులను ఎక్కించుకునేందుకు నాలుగు రోడ్లు కూడలి సమీపంలోబస్సులు నిలపడం వల్ల దీనికి తోడు బస్సు ఆపరేటర్లు ఒకరిపై ఒకరి పోటీ పడి ట్రావెల్స్ బస్సులను రోడ్డులో ఇష్టానుసారంగా నీలవడంతో పట్టణానికి నాలుగు రోడ్ల ప్రధాన కేంద్రం కావడంతో ప్రైవేటు బస్సులు రోడ్డుగా అడ్డంగా నిలబడడం ఒకటైతే దీనికి తోడు బస్సులో నిలిచిన పరిసర ప్రాంతాలలో ఆటోలు డ్రైవర్లు కూడా ట్రాఫిక్ రూల్స్ ను పాటించకుండా ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం వల్ల వాహనదారులు తమ తమ నివాసాలకు




వెళ్లేందుకు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు గంటల తరబడి మైదుకూరు రోడ్డు సర్కిల్ నందు ప్రయాణికుల కోసం వేచి ఉండడం వల్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్న పోలీసు అధికారులకు తెలియదా అని పలువురు వాహదారులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ శాఖ వారు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను నాలుగు రోడ్ల సమీపంలో నిలబెట్టిన వాహనాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను నాలుగు రోడ్ల కూడలి సమీపంలో కాకుండా వేరే ఒక చోట నిలబెట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు పోలీస్ శాఖ వారిని కోరుకుంటున్నారు.

# పిఠాపురంకు భారీగా బయలుదేరిన పులివెందుల జనసైనికులు

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పిఠాపురంలో జరగబోయే 12వ పార్టీ ఆవిర్భావ సభ ప్రాంగణంకి ముఖ్య నాయకులతో బయలుదేరడం జరిగింది. కేవలం ఒక సభలా కాకుండా పండుగలా జరుపుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశారు అని పులివెందుల జనసేనపార్టీ సీనియర్ నాయకుడు డియస్‌పి ప్రసాద్ తెలిపారు.



రేపు మోటార్ బైక్ పై వచ్చే వాళ్లందరికీ మన విజ్ఞప్తి, ఇంటి నుంచి బయలుదేరినప్పుడు ఎలా వచ్చారో, అలా జాగ్రత్తగా, క్షేమంగా ఇంటికి చేరాలి. మీకు ఏమైనా జరిగితే మన నాయకుడు పవన్ కళ్యాణ్ గారు చాలా భాదపడతారు. ఆయనకు భాద కలిగించే పని మీరు చెయ్యరు అని ఆశిస్తున్నాము అని ప్రసాద్ కోరారు. రేపు జరగబోయే సభ మరో కుంభమేళా సునామి అవుతుంది. దేశ రాజకీయ చరిత్రలో ఈ సభ చిరకాలం మిగిలిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సభకి వేంపల్లి జనసేనపార్టీ సీనియర్ నాయకులు డా రవి శంకర్,పులివెందుల నుండి ఉమర్ ,సాయి తదితరులు బస్సు ప్రయాణానికి పార్టీ జండా ఊపి సభ ప్రాంగణంకు బయలు దేరారు.

# ప్లాస్టిక్ నివారణకై హొటల్ తనిఖీలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్..!

**ప్లాస్టిక్ నివారణకు సహకరిస్తున్న హొటల్ యజమానికి సన్మానం**

**మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి**

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత నిర్మూలనకై ప్రత్యేక కార్యాచరణలో భాగంగా అదేవిధంగా హొటల్ నిర్వహణ తనిఖీలో భాగంగా గురువారంరాధాకృష్ణ హొటల్ ను తనిఖీ చేయగా ఆ హొటల్ నందు హొటల్ యజమానిఅరిటాకులు, విస్తరాకులు వాడటంతో పాటు హైజీనిక్ పాటిస్తూ ప్లాస్టిక్ నియం త్రణ లో భాగమవడంతో కమీషనర్ హొటల్ యజమానిని అభినందించారు అంతేకాకుండా హొటల్లో తయారు చేసే పదార్థాలను కమిషనర్ మునిసిపల్ సిబ్బంది టిఫిన్ చేసి హొటల్ యజమాని నాణ్యతగా పదార్థాలు చేయడం పట్ల కమిషనర్ ఆనందం వ్యక్తం చేశారు మరియు హొటల్ సిబ్బందిని మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి అభినందిస్తూ హొటల్ యజమానిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యజమానిమాట్లాడుతూ గతంలో ప్లాస్టిక్ కవర్లు వాడేవారమని మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ నిర్మూలించేందుకు ఆయన ఆదేశాల మేరకు ప్లాస్టిక్ కవర్ ల కంటే అరటాకులే తక్కువ ధరలో వస్తున్నాయని తెలియక ప్లాస్టిక్ కవర్ వాడేవాళ్ళమని హొటల్ యజమానులు కమీషనర్ కు తెలిపారు.పరిశుభ్రత పాటించడం, అరిటాకులు వాడటంవలన కస్టమర్‌ల సంఖ్య పెరగడంతో పాటు హొటల్ నందు గూగుల్ రేటింగ్ కూడా పెరిగిందని హొటల్ యజమానులు మునిసిపల్ కమీషనర్, మునిసిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా అన్నీ హొటళ్ళ నందు కూడా ప్లాస్టిక్ వాడకుండా ఈ విధానాన్ని అనుసరించాలని కోరారు.ప్లాస్టిక్ నిషేధంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాన్నారు.ప్లేట్ల నందు, పార్సిల్ చేయడానికి వంటి వాటికి ప్లాస్టిక్ కవర్స్ ఎట్టి పరిస్థితుల్లో వాడరాదు.కవర్స్ బదులు అందరూ తప్పకుండా విస్తరాకులు గానీ , అరటి ఆకులు వాడాలన్నారు.శానిటేషన్ సెక్రెటరీలు మధ్యాహ్నం , రాత్రి పూట తమ పరిదిలోని హొటళ్ళు తరచుగా తనఖీలు చేస్తూ ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా హొటళ్లలో ప్లాస్టిక్ వాడితే దగ్గర లోనీ సచివాలయం నందు పిర్యాదు చేయవచ్చన్నారు.



# పరీక్షా సామాగ్రి వితరణ

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** డాక్టర్ ఎస్‌వి ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నర్సాపురం జడ్పీ హై స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ నెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పరీక్ష సామాగ్రిని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశ్న పత్రాన్ని ఒకటి రెండు సార్లు చదివి ప్రశాంతంగా జవాబులను రాయాలన్నారు. వేసవికాలం దృష్ట్యా పరీక్షా సమయంలో మజ్జిగ, నీరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండి శెట్టి, ఉపాధ్యాయులు కుమారస్వామి, సుబ్బారెడ్డి, రమణయ్య, గురయ్యా, బాలరాజు, ప్రసాద్, ట్రస్ట్ సభ్యులు బండి వెంకటసుబ్బయ్య, శ్రీధర్, సూరే ప్రసాద్, సతీష్, ధర్మేంద్ర, నాని తదితరులు పాల్గొన్నారు.



# సాయినాధునికి ప్రత్యేక పూజలు

## అన్నదాన కార్యక్రమం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళ హారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామసుబ్బయ్య మాట్లాడుతూ పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్దసంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులూ ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా..!

## ఒరిగిన ట్రాన్స్ఫార్మర్ దిమ్మెలు పడిపోవటానికి సిద్ధంగా ఉన్న కరెంటు స్తంభాలు వెలగని వీధిలైట్లు

అట్లూరు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ లు బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యుత్ శాఖ పరంగా రాష్ట్రంలో ఎక్కడ కూడా విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైతే విద్యుత్ సమస్యలు ఉన్నాయో వాటిని ఎప్పటికప్పుడు త్వరితగతిన సమస్యలను పరిష్క రించాలని ప్రభుత్వం చెబుతుంటే అందుకు భిన్నంగా బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మండలం వేమలూరు పంచాయితీ ఎస్సీ కాలనీలో ప్రజలు పలు విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటు న్నారు వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి విన్నవిం చుకున్నా కూడా ఏమాత్రం కూడా పట్టించుకోకుండా విని విన్నట్లు వ్యవహరిస్తున్నారు గ్రామంలో ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా అని గ్రామస్తులు వాపోతున్నారు గ్రామంలో బోర్ వేసిన చోట ట్రాన్స్ఫార్మర్ కు ఉన్న దిమ్మెలు ఒక వైపుకు ఒరిగి పోయాయి అటువైపు నిత్యం ప్రజల సంచరిస్తూ ఉంటారని దిమ్మెలు ఎప్పుడు పడిపోతాయోనని ప్రాణాన్ని గుప్పెట్లో పెట్టుకుని తిరుగుతున్నారు మరో చోట పూర్తిగా ఒకవైపుకు పడిపోవడానికి కరెంటు స్తంభం సిద్ధంగా ఉంది ఎన్నోసార్లు లైన్మెన్ల కు చెప్పినా



కూడా పట్టించుకోకుండా వెళ్తున్నారు ప్రతినెల కరెంట్ బిల్లులకు గ్రామానికి వస్తున్నారే కానీ వారికి చెప్పినా పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు చెప్పినా వినీ విన్నట్లు వెళ్తున్నా రనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల వీధిలైట్లు కూడా వెలగకుండా ఉన్నాయి ఈ విష యమై గ్రామస్తులు సంబంధిత అధికారులకు విన్న వించుకున్న కూడా పట్టించుకోక పోవడంతో రాత్రి పూట చిన్నపిల్లలు వృద్ధులు రోడ్డుపై తిరిగేందుకు ఇబ్బంది పడుతున్నారు. కాలనీలో ఒక వీధిలో మెయిన్ లైన్లు అన్నీ కూడా దగ్గరికి రావడంతో కోతులు కాకులు కరెంటు లైన్లపై నిత్యం సంచరి స్తున్నాయి వాటిపై అవి తిరిగేటప్పుడు లైన్లన్నీ టచ్ చెయ్యి నిప్పురవ్వలు ఇంటి ముందు పడుతున్నాయి దాంతో చిన్నపిల్లలు బయట తిరిగేందుకు వస్తే ప్రమాదం ఎప్పుడు జరుగుతుందోనని భయపడి పోతున్నారు కాలనీ ఇళ్ల వెనుక ఉన్న పొలాల మీదుగా కరెంటు మెయిన్ లైన్లను ఏర్పాటు చేయడం జరిగిందని దాంతో మా పొలాలకు నీరు పెట్టుకున్న తర్వాత సైడ్ ఉన్న చెట్ల ద్వారా కరెంటు వస్తోందని ఇటీవల కాలనీలో ఓ మహిళకు కరెంట్ షాక్ తగిలి ప్రాణం పోయే పరిస్థితి ఏర్పడింది దాంతో ఆ మహిళ హాస్పిటల్ పాలయిందని వేలరూపాయలు డబ్బు ఖర్చయిందని వాపోతున్నారు మూడు నెలలు పని చేసుకోవడానికి వీలు లేకుండా ఇంట్లోనే ఉండి పోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆ మహిళ కుటుంబం విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కాలనీలో ఇళ్ల వెనుక పొలాల మీదుగా ఉన్న కరెంటు లైన్లను మార్చి వేయాలని వారు విద్యుత్ అధికారులను వేడుకుంటున్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ సూపరింటెండెంట్ రమణమ్మ పర్యవేక్షణలో పాలతల దేవస్థానం హుండీ లెక్కింపు



పెండ్లిమర్రి మేజర్ న్యూస్. పెండ్లిమర్రి మండలం పొలతల మల్లేశ్వర స్వామి, అక్కదేవతల, బండి అన్న స్వామి పుట్ట ఆంజనేయ స్వామి దేవస్థానాల హుండీ లను బుధవారం దేవాదాయ ధర్మదాయ శాఖ సూపరింటెండెంట్ రమణమ్మ పర్యవేక్షణలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మొదటగా ప్రధాన దేవస్థానము మల్లేశ్వర స్వామిహుండీ ఆదాయము రూ.980076లు అక్కదేవతల దేవస్థానం ఆదాయం రూ..21,87,485లు, బండి అన్న స్వామి దేవస్థాన ఆదాయం రూ 97,218లు, పుట్ట ఆంజనేయ స్వామి దేవస్థానం ఆదాయం రూ73,050 కాగా మొత్తం రూ. 33,37,829లు ఇక బంగారం 50 గ్రాములు... వెండి నాలుగు కిలోలు వచ్చినట్లుగా ఆలయ ఈవో కృష్ణ నాయక్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సిరిగిరెడ్డి రాజారెడ్డి, ఆలయ పూజారులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# యువత పోరు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## ఇచ్చిన హామీలు అమలులో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకత

## పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి- చైర్మన్- కన్వీనర్

పులివెందుల మేజర్ న్యూస్ బుధవారం కడపలో జరిగిన యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పులివెందుల నియోజకవర్గ వైయస్సార్సీపి నాయకులకు,కార్యకర్తలకు, యూత్ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత పోరుతో ప్రభుత్వాన్ని ఫీజురిమెంబర్ సిమెంట్ నిరుద్యోగ భృతి పలు అంశాలపైప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ జరిగిన యువత పోరు కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. కూటమి ప్రభుత్వం అపద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కింది అన్నారు. 9 నెలలైనా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వైఎస్ఆర్సిపి నిర్వహించిన యువత పోరు కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని కుల దోచేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.



# బోన్ క్యాన్సర్ విధ్యార్థికీ చేయూత

## హెల్పింగ్ హ్యాండ్స్, అధ్యాపకుల ద్వారా నగదు

వేంపల్లె మేజర్ న్యూస్: ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్-2 సిఎస్సి చదువుతున్న విద్యార్థి ఎస్.సురేంద్రకీ, క్యాంపస్ లోని హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్, అధ్యాపకులు చేయూత అందజేశారు. విద్యార్థి బ్లడ్, బోన్ క్యాన్సర్ తో వేలూరు సిఎంసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోరుమామిళ్లకు చెందిన ఈ విద్యార్థి తండ్రి నిరుపేద రైతు కావడంతో తండ్రి తన కుమారుడిని కాపాడుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంపై ఆర్కేవ్యాలీ అధ్యాపకులు, విద్యార్థులు స్పందించి రూ.5,02,226, మిగతా ఆర్జియూకేటీ క్యాంపస్ల నుంచి రూ. లక్ష సేకరించారు. ఈ మొత్తాన్ని ఆర్కేవ్యాలీ క్యాంపస్ ఏఓ రవికుమార్ చేతుల మీదుగా విద్యార్థి తండ్రి సౌలు రాజుకీ అందజేశారు. దాతలు స్పందించి ఆ విద్యార్థికీ సహాయం అందించాలని ఏఓ విజ్ఞప్తి చేశారు. సహాయం చేసేందుకు 8688283876 నెంబర్కీ సంప్ర



దించాలని కోరారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రమేష్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ కొండా శింగరాయ స్వామి ఆరాధన ఉత్సవాలు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారి మఠం నుండి మిట్టామానుపల్లె వెళ్లే మార్గ మధ్యములో నెలకొని వున్న త్రికాల వేది, మహా మహిమోన్నత యోగులైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కొండా శింగరాయస్వామి వారి ఆరాధనోత్సవములు ప్రతి ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి పర్వదినమున ఉత్సవములు భక్తజనుల సహకారములతో వైభవముగా జరుగుతాయని శ్రీకొండ సింగ రాయస్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బివి నర్సయ్య తెలిపారు. శుక్రవారము ఉదయం శ్రీ కొండా శింగరాయస్వామి వారి సన్నిధిలో నిర్వహించు విశేష అభిషేకము, ప్రత్యేక పూజలు, హరిభజన అన్నదానము మొదలగు కార్యక్రమములు జరుగుతాయని భక్తాదులందరు. పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీస్వాములవారి కృపాకటాక్ష వీక్షణములు పొంది తరించగలరని కోరారు.

# ఎఫ్ ఎసి హెచ్ఎంగా శ్రీనువాసులు



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలకు ఎఫ్ ఎసిహెచ్ఎం గా చెరుకూరి శ్రీను వాసులను నియ మిస్తూ ఆర్జేడి శా మ్యూల్ ఆదేశాలు జారీ చేశారు ఇటీవల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులపై అదే పాఠశాలలో పని చేస్తున్న పిజిటి ఉపాధ్యాయుడు దాడి చేస్తున్న సమయంలో హెచ్ఎం నారాయణ మ్మ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అధికా రులు ఆమెను సస్పెండ్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో బాలికల పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పిజిటి ఉపాధ్యాయుడుశ్రీనువాసులు ఎఫ్ఎసి హెచ్ఎంగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. చెరుకూరి శ్రీనువాసులుకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

### బొలెరో ద్విచక్ర వాహనం ఢీ -వ్యక్తికి గాయాలు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం పులి వీడు పంచాయతీ పరిధిలో గురువారం బొలెరో మరియు ద్విచక్ర వాహనం ఢీకొనడం జరిగింది. పోరుమామిళ్ల నుండి ద్విచక్ర వాహనంలో వంకమర్రి కి వెళుతుండగా పులివీడు వద్ద ప్రమాదం జరిగింది. ప్రమాదంలో వంకమర్రి గ్రామానికి చెందిన సురేష్ కుమార్ (30 సం"లు) తలకు గాయాలవ్వగా, అతనిని కడప రిమ్స్ కు తరలించడం జరిగింది.

## పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన సామాగ్రిలు పంపిణీ



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలం ఎగువ రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏపీటీఎఫ్(257) పోరుమామిళ్ల రీజియన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష సామాగ్రి రైటింగ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు కల్లూరు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏపీటీఎఫ్ 257 శాఖ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల రీజియన్ నందు వివిధ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి రైటింగ్ ప్యాడ్స్ పంపిణీ చేశామని గురువారం ఎగువ రామాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి రైటింగ్ ప్యాడ్స్ పంపిణీ చేయడమైనది. విద్యార్థులు రాబోయే పరీక్షలు సమర్థవంతంగా , చక్కగా రాసి పరీక్షలో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ అయ్యలూరి బ్రహ్మానందరెడ్డి రీజినల్ నాయకులు బీరం రాంభూపాల్ రెడ్డి, ఏపీటీఎఫ్ కలసపాడు బాధ్యులు వెంకటసుబ్బయ్య, పత్తి కిరణ్ కుమార్, ఎం ప్రభాకర్ రెడ్డి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం అందరి బాధ్యత



పులివెందుల మేజర్ న్యూస్ ప్లాస్టిక్ రహిత సమాజం మనందరి బాధ్యతని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాముడు తో కలిసి పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని హెూల్ సేల్ మరియు రిటైల్ కిరాణా షాపు యజమానులతో ప్రభుత్వ నిషేదిత ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడటం నిషేధంపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ప్రభుత్వ నిషేదిత ప్లాస్టిక్ వాడటం వలన మానవాళికి కలిగే దుష్ప్ర భావాలు పర్యావరణముపై ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావంపై అవగాహన కల్పించారు. ఈ సమీక్ష సమావేశం లో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మునిసిపల్ కమిషనర్ రాముడు, కిరాణా షాపు యజమానులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## రమణయ్య పరామర్శించిన వైకాపా నాయకులు



పులివెందుల మేజర్ న్యూస్ గత వారంలో పులివెందుల లక్ష్మీ థియేటర్ దగ్గర నగరిగుట్ట నుంచి మెయిన్ రోడ్‌లోకి టీవీఎస్ ఎక్సెల్‌లో బయలుదేరి వస్తున్న ఇనుముల రమణయ్య అనే వ్యక్తిని మెయిన్ రోడ్ నుంచి బైక్ లో వస్తున్న వ్యక్తులు రమణయ్యను యాక్సిడెంట్ చేయడంతో ఆయనకు కాలు మూడు చోట్ల కాలు ఎముక ఇరగడం జరిగినది. అతని అప్పటికప్పుడే కడప ఆసు పత్రులకు తరలించి కాల్ ఆపరేషన్ చేయించి పులివెందుల రమణయ్య నివాసానికి తీసుకురావడం జరిగింది. ఆయనను పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పట్టణ కన్వీనిర హాల్ గంగాధర్ రెడ్డి వైసిపి నాయకులు కొంగన పల్లి రవి కుప్పాల శ్రీరామ్ సుబ్బయ్య శ్రీరాములు బత్తెన సేకర శివ నగరగుట్ట వైసిపి నాయకులు పద్మనాభరెడ్డి ఎనుముల రమణయ్యని పరామర్శించారు.

# యువత పోరు అంటూ రోడ్డు ఎక్కడం సిగ్గుచేటు

## తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి

కమలాపురం, మేజర్‌న్యూస్ : మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు 'యువత పోరు' అంటూ రోడ్డు ఎక్కడం సిగ్గుచేటని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి నాయకులు పోరుబాట అంటూ రోడ్డు ఎక్కడ సిగ్గుచేటన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు ఇస్తామని ఆశ చుపి మీ ప్రభుత్వం ఏం చేశారు. జాబ్ క్యాలెండర్ అంటూ మోసపు మాటలతో యువతను మోసగించింది మీరు కాదా అన్నారు. కనీసం సొంత జిల్లాలో కొప్పర్తి కారిడార్‌లో ఎంత నిధులు తీసుకొచ్చారు ఎంతమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఇప్పుడు ఎనిమిది నెలల్లో ఏదో మునిగిపోయిందని రోడ్డు ఎక్కడం ఏమిటని ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వం లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు యువత ఈ ప్రభుత్వం మాకు అవసరం లేదని ఓడించిన మాట వాస్తవం కాదా అన్నారు ఎనిమిది నెల కాలంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక వాగ్దానాలు నెరవేర్చారని ప్రస్తుతము మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం కొంత సమయం పడుతుందని త్వరలోనే అన్ని హామీలను పూర్తి చేస్తారని తెలిపారు గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం



ఆధ్వర్యంలో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు తెలపాలని యువతకు ఉద్యోగాలు రాకపోవడానికి కారణం జగన్మోహన్ రెడ్డిఅని దానికి పూర్తి బాధ్యత ఆయనే వహించాలన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు బాబా సుబ్బారెడ్డి లోకేశ్వర్ రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత డిఎస్సీ కోచింగ్ కు దరఖాస్తులు ఆహ్వానం

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు ఉచిత డిఎస్సీ కోచింగ్ ఇవ్వనున్నట్లు ఉప సంచాలకులు కె సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్ ఆప్షన్స్ కు మార్చి 15 చివరి తేదీ అన్నారు.ఇప్పటికే 1000 మంది షార్టలిస్ట్ పూర్తి చేశారని చెప్పారు.షార్ట్ లిస్ట్ చేసిన అభ్యర్థులందరూ సకాలంలో వారి వెబ్ ఆప్షన్స్ ను పూర్తి చేయాలని చెప్పారు.ఉచిత డిఎస్సీ కోచింగ్ కోసం ఎస్సీ ఎస్టీ షార్టిస్ట్ చేసిన జాబితా సంబంధిత వెబ్‌సైట్‌లో ఉన్నాయని తెలిపారు.కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పాడి రైతులు పశువుల పెంపకంలో జాగ్రత్తలు పాటించండి

## జిల్లా అధికారి మునేయ్య

యర్రగుంట్ల మేజర్ న్యూస్ కృత్రిమ గర్భధారణతో జన్యుపరంగా ఆరోగ్య వంతమైన మేలు జాతి లేగ దూడలు జన్మిస్తాయని పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి డాక్టరు మునెయ్య పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కర్చుకుంటపల్లె గ్రామంలో కడప పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పాడి పశువులకు తప్పనిసరిగా ఎదసూదులు వేసుకోవాలని సూచించారు. దూడపుట్టిన 45 నిమిషాల లోపు జున్నుపాలు తప్పనిసరిగా కాపుకోవాలని ప్రతినెల క్రమం తప్పకుండా ఏలిక పాముల నివారణకు మందులు వేయించాలని సూచించారు. పాడి రైతులు పశువుల పెంపకంలో జాగ్రత్తలు పాటించడంతోపాటు సకాలంలో వ్యాక్సిన్లు తగు మోతాదులో వేయాలన్నారు. పశువులలో ఎదగ రావడానికి లింగ నిర్ధారిత వేరే వలన కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ప్రదర్శన లో 35 లేక దూడలు పాల్గొనగా మేలు జాతి లక్షణాలు ఉన్న లేగదొడల యజమానులకు మొదటి మూడు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య డాక్టర్లు మహేశ్వర్ రెడ్డి, శివరామిరెడ్డి,



శరత్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుమలత లతోపాటు నాయకులు పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ రైతులకు ఆర్గానిక్ సర్టిఫికెట్ అందజేత



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ పోరుమామిళ్ల డివిజన్‌లో పోరుమామిళ్ల, కాసినాయన, కలస పాడు, బి కోడూర్, బి.మఠం మండలాల్లో దాదాపుగా 4200 మంది రైతులకు ఆర్ వై ఎస్ ఎస్ నుండి ప్రకృతి ఎన్ ఎఫ్ రైతుకు ఆర్గానిక్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు సదరు మండలం రైతు సేవా కేంద్రం నందు డివిజన్ మురళీధర్ రెడ్డి అధ్యక్షతన మార్కెటింగ్ ఎన్‌ఎఫ్‌ఏ శ్రీధర్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ ట్రైనింగ్ ఇచ్చి పిజిఎస్ రిజిస్టర్స్‌ను వివో వారిగా సదరు సిబ్బందికి రైతుల పిజిఎస్ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఎన్ ఎఫ్ పద్ధతిలో అధునాతన నమూనాలలో పంటలు సాగు చేస్తే రైతులకు అధిక లబ్ది చేకూరుతుందో అలాంటి పంటల నమూనా (ఏటీఎం, ఏ (గ్రేడ్)పై మేరీ శిక్షణ ఇస్తూడి ఎంఎంటిఎస్‌లను ఉద్దేశించి వారు అనంతపురంలో తీసుకున్న శిక్షణను క్షేత్రస్థాయిలో ప్రతి సిబ్బంది సొంత పొలం నమోనాలలో అను సంధానం చేసి రైతులకు ప్రోత్సాహకాలుగా ఉండాలని తెలియజేశారు. ఏడిఏ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ మొదటగా రైతుసాధికార సంస్థ ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయాన్ని యజ్ఞంలా చేస్తుందని, అందులో పోరుమామిళ్ల డివిజన్ నుండి 40 మంది పైగా ప్రకృతి వ్యవసాయంలో సహాయం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంటిఎస్, సిడిఐస్, యూనిట్‌ఇంచార్జులు, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

## జ్ఞాన ప్రదాయని భవద్గీత

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ జ్ఞాన ప్రధాని భవద్గీత మానవ శ్రేయస్సు కోరే గ్రంథం భవద్గీత ఉపన్యాసకులు చాపాడు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ కడప వారి ఆధ్వర్యంలో ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు పర్యవేక్షణలో గంగిరెడ్డి పల్లె రామాలయంలో జరిగిన ధార్మిక కార్యక్రమంలో భాగంగా భవద్గీత అనే అంశంపై ఆయన ప్రసంగించారు. భవద్గీత ను లోకానికి అందించిన జగద్గురు శ్రీకృష్ణుడు ఏ క్షేత్రములైన ధర్మాన్ని ఆచరించాలని ఆయన భవద్గీతలో బోధించారు .ఈ కార్యక్రమంలో బాల వీరారెడ్డి చిన్న ఓబుల్ రెడ్డి రామకృష్ణారెడ్డి రమణారెడ్డి నరసింహారెడ్డి అంకిరెడ్డి సుబ్బారావు వరలక్ష్మి ,లక్ష్మీదేవి ,గీతా, కుమారి ,ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టైలరింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి : ఎంపిడిఓ

చెన్నూరు మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ మహిళలకు కల్పిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమానికి మహిళలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెన్నూరు మండలంలోని రెడ్డి,కమ్మ,ఈబిసి,బిసి,క్షత్రియ వైశ్య,బ్రాహ్మణ,బలిజ సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అంతే కాకుండా శిక్షణ పూర్తి చేసుకున్న తరువాత కుట్టుమిషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 22వ తేదీ లోపు ఆయా గ్రామాలకు సంబంధించిన సచివాలయం లేదా ఎంపిడిఓ కార్యాలయంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.శిక్షణకు 18 సం"నుండి 50 సంవత్సరాలలోపు వయసు గల మహిళలు అర్హులని తెలిపారు.ఆధార్,రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం తీసుకోని దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత గల మహిళలు ఉచిత టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఈ పంట నమోదు జాబితా విడుదల

## ఏఈఓ విక్టోరియా రాణి




లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలం లోని గురువారం లింగాల రైతు సేవ కేంద్రాలలో రబీ 2024-25 ఈ పంట నమోదు జాబితాను సామాజిక తనిఖీ మరియు గ్రామ సభ బాగా నిర్వహించామని అన్నారు. అందులో భాగంగా లింగాల రైతు సేవా కేంద్రంలో జరగుతున్న పంట నమోదు జాబితా, గ్రామ సభలో ఏ ఈ ఓ, విక్టోరియా రాణి మాట్లాడుతూ లింగాల రైతు సేవా కేంద్రం సంబంధించి ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో ఈ పంట నమోదు రబీ 2024-25 కి సంబందించి పూర్తి అయినది అని, సామాజిక తనిఖీ కోసం ఈ పంట అర్హుల జాబితాను రైతు సేవ కేంద్రల వద్ద ప్రదర్శిస్తునామాని ఈ జాబితాల పై రైతుల నుంచి అభ్యంతరాల స్వీకరణ కోసం రైతు సేవ కేంద్రాలలో గ్రామ సభలు నిర్వహిస్తునామాని తెలిపారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు వారి వివరాలు అనగా రైతుల పేర్లు ,సర్వే నెంబర్లను,విస్తీర్ణం,పంట సాగు పద్ధతి తదితర వివరాలు నమోదులో ఎక్కడైనా పొరపాటు జరిగి ఉంటే వాటిని సరిచేసుకోవాలని,అభ్యంతరాలు ఏవైనా ఉంటే వ్రాత పూర్వకంగా ఈ నెల 18వ తేది లోపు తెలియచేయాలని తెలిపారు. అభ్యంతరాలను సరిచూసి 22వ తేదీ లోపు పరిష్కరిస్తామని తెలియచేసారు. అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం ఈ నెల మార్చి 22 వ తేదీన తుది జాబితాను రైతు సేవ కేంద్రాలలో ప్రదర్శిస్తామని తెలిపారు. అలాగే తుది జాబితా ఆధారంగానే పంట నష్ట పరిహారం, పంటల భీమా మరియు సున్నా వడ్డీ పంట రుణాలు వంటి వాటికీ అర్హత పొందుతారని ఏఈఓ విక్టోరియా రాణి, తెలిపారు..కార్యక్రమంలో లింగాల, మరియులోపట్నుతల గ్రామ రైతులు పాల్గొన్నారు.

# స్మశానాన్ని ఆక్రమించాలని చూస్తున్న వీఆర్వో పై చర్యలు తీసుకోవాలి




పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ పరిధి నర్సింగ్ పల్లి ఎస్సీ కాలనీ స్మశాన వాటికను ఆక్రమించాలని చూస్తున్న వీఆర్వో గురవయ్య అలియాస్ బాలకృష్ణపై చర్యలు తీసుకోవాలని గురువారం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ ను సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మరియు పోరుమామిళ్ల మండల కార్యదర్శి రవికుమార్ నేతృత్వంలో గ్రామస్తులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ రెవిన్యూ పొలం సర్వేనెంబర్ 443 లో దళిత కుటుంబాలకు గతంలో కొంత స్థలాన్ని స్మశానానికి కేటాయించారని, అదే గ్రామానికి చెందిన వీఆర్వో జక్కుల గురవయ్య అలియాస్ బాలకృష్ణ మరియు చిరంజీవి రెవెన్యూ ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకొని ఆ స్మశాన స్థలాన్ని ఆక్రమించి తన తల్లి రవణమ్మ పేరుతో రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి ఆన్లైన్ చేసుకోవడం జరిగిందన్నారు. అప్పటినుండి చనిపోయిన వారిని ఖననం చేయనీకుండా బాలకృష్ణ వారి కుటుంబ సభ్యులు మారణాయుధాలతో దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంపై అనేక పర్యాయాలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో తాసిల్దారు క్షేత్రస్థాయి రికార్డులను పరిశీలించిన అనంతరం గురయ్యా తల్లి పేరుతో తయారుచేసిన పత్రాలు తప్పుడు పత్రాలని, స్మశానంపై గురయ్యకు ఎలాంటి హక్కులు లేవని తాసిల్దార్ ఆర్డీవోకు నివేదిక పంపినప్పటికీ ఇలాంటి చర్యలు లేవన్నారు. గత ప్రభుత్వంలో ఇదే గురయ్యా బి కోడూరు మండలం గోవిందా పల్లె వీఆర్వో గా పనిచేసి జెడ్పీ హైస్కూల్ స్థలాన్ని ఒక వ్యక్తి వద్ద లంచం తీసుకొని ఆన్లైన్ చేయడంతో ఆ వ్యక్తి ఆ స్థలాన్ని సొసైటీలో తాకట్టు పెట్టి రుణం పొందడంపై పత్రికలలో వచ్చిన కథనాలపై ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జిల్లా కలెక్టర్ గా పనిచేసిన లోతేటి శివశంకర్ స్పందించి విచారణ చేపట్టి అనంతరం విఆర్ఓ, డిప్యూటీ తాసిల్దార్ ను సస్పెండ్ చేయడం జరిగిందని, అయినప్పటికీ వీఆర్వో గురయ్యాలో ఎలాంటి మార్పు రాకపోగా రెవెన్యూ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ ఆ అధికారులకే సవాలు గా మారాడన్నారు. కలెక్టర్ ఎస్పీలను కలిసి ప్రజా స్పందనలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు గురయాపై చర్యలు తీసుకొని స్మశానాన్ని పరిక్షించకపోగా స్మశానంలో సమాధులను తొలగించిననూ అతనిపై కేసులు నమోదు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. వీఆర్వో ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకొని రెవెన్యూ అధికారులను ప్రలోభ పెట్టి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడమే కాకుండా అలాంటి స్థలాలను కబ్జాదారులకు కట్టబెట్టి, కోట్లకు పడగ లెత్తిన గురయ్యాను తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జానయ్య, భాస్కర్, సుబ్బరాయుడు, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ పాఠశాల ఏర్పాటుకి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవ



ఖాజీపేట మేజర్ న్యూస్ మైదుకూరు నియోజక అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ముందుకు వెళుతున్నారని ఖాజీపేట తెలుగుదేశం మండల యువనాయ కులు సోమల త్రివిక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా జిల్లాల పునర్విభజన తర్వాత అవశేష కడప జిల్లాలో జవహర్ నవదోయ పాఠశాలను ఏర్పాటు చేయాలని అదికూడా మైదుకూరు నియోజవకర్గంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్‌ను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కోరారనీ దీనిపై జవహర్ నవోదయ పాఠశాల ఏర్పాటుకు కావాల్సిన స్థలం, భవనాలు తదితర అంశాలపై పూర్తి స్థాయి నివేదికను పంపాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు కడప కలెక్టరును ఆదేశించారనీ తెలిపారు. దీనిపై జిల్లా పాఠశాల విద్యాశాఖ సైతం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. అధికారులు త్వరగా ప్రక్రియను పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని, ఇది గ్రామీణ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని త్రివిక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కంకణ బద్ధుడై ఉన్నారనీ అందుకోసం ఎంతో కృషి చేస్తున్నారని, మునుముందు నియోజకవర్గంలో మరింత అభివృద్ధిని చూడబోతున్నామని విశ్వాసం వ్యక్తం చేశారు. పుట్టా గెలుపు ప్రగతికి మలుపు అన్న మాటలని ఆయన నిజం చేస్తున్నారనీ తెలిపారు.

# కోటిరెడ్డి మహిళా కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కడప కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్ ఎస్ ఎస్, ఎన్‌సిసి జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్య క్రమంలో భాగంగా ఈరోజు సింగిల్ యూస్ ప్లాస్టిక్ (ఒకసారి ఉపయోగించి పారవేసే ప్లాస్టిక్) అనే అంశంపై బృంద చర్చ ( గ్రూప్ డిస్కషన్) మరియు పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ అనగానేమి? వాటి వలన కలిగే దుష్ఫలితాలు పర్యావరణ కాలుష్యం మానవులు ఇతర జీవజాతికి కలిగే వ్యాధులు ప్లాస్టిక్ నివారణ మార్గాలు మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ వలన కలిగే ఉపయోగం వంటి అంశాలపై చర్చను నిర్వహించారు. ఎన్‌సిసి కేడట్లు సింగిల్ యూస్ ప్లాస్టిక్ అనే అంశం మీద చక్కటి పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు. తర్వాత అధ్యా పకులు విద్యార్థులు సింగిల్ యూస్ సంబంధించిన ప్రతిజ్ఞ కూడా చేయడం జరిగింది. కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్,ఎన్ సి సి ప్రోగ్రాం ఆఫీసర్లు జంతు శాస్త్ర విభాగపు సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు, డాక్టర్ పి. శచీ దేవి, డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ బి. స్వరూప, వాహిదా, రిజ్వానా మరియు మీనా కుమారీ పాల్గొన్నారు.

# నాటుసారా తయారీ నిర్మూలించాలి

## కల్లూరుపల్లిలో గ్రామసభ నిర్వహించిన ఎక్సైజ్ శాఖ




చక్రాయపేట మేజర్ న్యూస్: పులివెందుల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల చక్రాయపేట మండలం కల్లూరుపల్లి తండాలో నవోదయ 2.0 లో భాగంగా నాటు సారా నిర్మూలన కోసం గురువారం గ్రామసభ నిర్వహించారు కడప ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ ప్రసంగిస్తూ గ్రామంలో మూడు నెలల లోపు నాటు సారాను పూర్తిగా నిర్మూలించాలని దానికి తగినట్టుగా గ్రామస్తులు అందరూ ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. నాటుసారా వలన కలిగే నష్టాలు వాటి చర్యల గురించి అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రజలకు వివరించారు . కడప అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ వినోద్ కుమార్ గ్రామ సర్పంచ్ పురుషోత్తం నాయక్ డిఆర్డిఏ డిపిఎం ఫారెస్ట్ ఆఫీసర్ పోలీస్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి ఈ ఎస్ టి ఎఫ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథరెడ్డి పులివెందుల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి ,చెన్నారెడ్డి సాదిక్ హుస్సేన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు అనంతరం డేగ కళాజాతి బృందం కడప పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాతి కార్యక్రమం నిర్వహించి నాటు సారాయి వలన కలిగే అనర్ధాలు, ఆరోగ్య సమస్యల గురించి నాటిక, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు

# లింగాల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నియామకం



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన యూనియన్ సమావేశం మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్య దర్శుల గ్రేడ్ వన్ నుంచి సిక్స్ వరకు పంచా యతీ కార్యదర్శులు మండల స్థాయి యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిం దని అన్నారు. ఈ మండల స్థాయి యూనియన్‌లో యూనియన్ అధ్య క్షుడుగా రవి కిషోర్,ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా పృధ్వి, ఎన్నికయ్యారు. ట్రెజరర్‌గా సల్మా, కార్యదర్శి,గా వరలక్ష్మి ఎన్నికయ్యారు. పంచాయతీ సెక్రెటరీ సెక్రటరీ లు కలిసి లింగాల మండలంలో పంచాయతీ సెక్రెటరీలకు పని భారం ఎక్కువైందని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డికి వీరందరూ కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో విజయజ్యోతి, మహేశ్వరి, పద్మ,శ్యామ్ సుందర్ రెడ్డి, సురేష్ కుమార్, రవికుమార్, విశ్వనాథరెడ్డి, సంజీవ రాయుడు పాల్గొన్నారు.

# పోలీస్ చట్టాలపై విద్యార్ధులకు అవగాహన సదస్సు



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ కడప జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం కడప నగరం అక్కాయపల్లి లోని సాయికృప నర్సింగ్ స్కూల్ విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సి.ఐ ఈదురు బాషా విద్యార్థినులకు సూచించారు. విద్యార్ది దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాం క్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుం దనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ సూచించారు. అవగాహన కార్యక్రమంలో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, సోషల్ మీడియా సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సి.ఐ ఈదురు బాషా తెలియజేశారు. కార్యక్రమం లో నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్యానెల్ చైర్మన్ హొదా కడప జిల్లాకు దక్కిన గౌరవం

## ఆంధ్రప్రదేశ్ అధికారిక భాషా సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా వెంకటయ్య



ఖాజీపేట మేజర్న్యూస్ శాసనమండలి చైర్మన్ అందు బాటులో లేని కారణంగా శాసనమండలి పానెల్ చైర్మన్గా శాసనమండలి సభ్యులు రమేష్ యాదవ్ సమర్ధవంతంగా నిర్వహించారు. ఈ అవకాశం దక్కడం కడప జిల్లా కీర్తికి, గౌరవానికి నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం నాడు శాసనమండలి స్పీకర్గా దక్కిన అవకాశాన్ని రమేష్ యాదవ్ సమర్ధవంతంగా నిర్వహించి పలువురు ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా తవ్వా వెంకటయ్య రమేష్ యాదవ్కు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో శాసనమండలి సభ్యులుగా మరింత సమర్ధవంతంగా పనిచేయవలసిన అవసరం ఉందన్నారు .కడప జిల్లా కీర్తిని గౌరవాన్ని కొనసాగించే రాజ్యాంగ పదవి ఏదైనా ఉన్నతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. వైయస్ కుటుంబంతో నమ్మకమైన విశ్వాసకరమైన అనుబంధాన్ని కొనసాగించగలిగితే వారిని ఉన్నతమైన స్థానంలో నిలబెడతారనడానికి రమేష్ యాదవ్ జీవితమే సాక్ష్యమని తవ్వా వెంకటయ్య చెప్పారు.

# మంత్రి లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు యువత అధ్యక్షుడు కల్లూరి దుగిరెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండల తెలుగు యువత అధ్యక్షుడు కల్లూరి దుగ్గిరెడ్డి. యువ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు యంగ్ డైనమిక్ లీడర్ నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని యువ నాయకుడు కల్లూరి దుగ్గిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలో జరుగుతున్న సమస్యల గురించి వివరించడమైనదని ఆయన అన్నారు. బద్వేల్ నియోజకవర్గ పరిధిలో పలు సమస్యలపై యువ మంత్రి వర్యులు నారా లోకేష్ గారికి వివరించడం జరిగిందని త్వరలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు యువనేతకు తెలియజేసిన ప్రతి విషయంపై సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు. యువతను ప్రోత్సహించి వారి అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా కృషి చేసేందుకు ఎల్లప్పుడు నియోజకవర్గం ప్రజా సమస్యలపై స్పందించి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని యువ మంత్రి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

# యువత పోరు వృద్ధుల జోరు

## ఉనికి కోసం వైసిపి ఆరాటం - టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్

**కడప - మేజర్న్యూస్ :** వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించక బకాయిలు పెట్టి, ఇప్పుడు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలపై వైసీపీ నాయకుల యువత పోరు, వృద్ధుల జోరుగా నిర్వహించారని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. బసవతారక రామ లా కాలేజీలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.4,800 కోట్లు బకాయిలు పెట్టి, చెల్లించాలని యువత పోరు చేయడం సిగ్గుచేటు అన్నారు. బకాయిలను దశల వారీగా చెల్లించేందుకు రూ.780 కోట్ల పైన విడుదల చేసిన ఘనత విద్యాశాఖ మంత్రి లోకేష్ కు దక్కుతుందన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకొని, న్యాయం చేయాలని రోడ్లెక్కడం హస్యాస్పందంగా ఉందన్నారు. మద్యంపై, ప్రభుత్వ కార్యాలయాలపై అప్పులు చేసి, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, ప్రజాభిమానం కోల్పోయి 11 స్థానాలకు వైసీపీ పడిపోయిందని చెప్పారు. లోకేష్ నేతృత్వంలో విద్యాశాఖ దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. అధికార బలంతో అరాచకాలు సృష్టించి, అధికారులను, ప్రజలను, టిడిపి కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. టిడిపి నేతల నుండి చంద్రబాబు వరకు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపలేదా అని సూటిగా ప్రశ్నించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను గుప్పిట్లో పెట్టుకుని అరాచకాలు, హత్యలు చేశారని, కూటమి ప్రభుత్వ పాలనలో తప్పు



చేసిన వారికి శిక్ష తప్పదు అన్నారు. నోరు పారేసుకున్న పోసాని కృష్ణ మురళి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పడం, తప్పించుకోవడానికి నటించడమేనన్నారు. కేవలం ఉనికి కోసమే వైసీపీ నాయకుల పోరు, యువత పోరుగా నిర్వహించారని చెప్పారు. ఎన్ని కుతంత్రాలు, కుయుక్తులు పన్నినా వైసీపీకి పునర్జన్మ లేదని ఆయన బల్లగుద్ది చెప్పారు. యువత పోరు, వృద్ధ జోరుగా సాగిందని, పోరులో ముందు వరుసలో వయస్సు పై బడిన వైసిపి నాయకుల ఫోటో ప్రతులను చూపించారు. ఈ సమావేశంలో జయరాం, కాశీం, సుధాకర్ యాదవ్, అమీర్, టీఎన్ఎస్ఎఫ్ లోకేష్, గడ్డం శీను తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్ల తరువాత మళ్ళీ అధికారంలోకి వచ్చేది వైసీపీనే

## వైసీపీ యువనాయకులు నిత్య పూజయ్య,కార్తీక్ రెడ్డి



చెన్నూరు మేజర్ న్యూస్ : నాలుగేళ్ల తర్వాత మళ్ళీ అధికారంలోకి వచ్చేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనే అని వైసీపీ మండల యువజన విభాగ అధ్యక్షులు పేరు సాముల నిత్య పూజయ్య, ఉపాధ్యక్షులు కార్తీక్‌రెడ్డి అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ 15 సంవత్సరాలకు ముందు పార్టీ పుట్టిందని అధికారంలో లేకపోయినా ఇప్పటికి ఏ మాత్రం ప్రజల్లో ఆదరణ తగ్గలేదన్నారు. తొమ్మిది సంవత్సరాలు అధికారం లేకపోయినా ఒత్తిళ్లకు తట్టుకొని నిలబడగలిగిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రతి ఒక్క హామీని నెరవేర్చిన ఘనత మా జగన్ రెడ్డి దేనని అన్నారు. కన్నుమూసి తెరిచేలోగా ఏడాది సమయం కావస్తోందని మరో నాలుగేళ్లు గడిస్తే మళ్లీ వైసీపీ అధికారంలోకి తప్పక వస్తుందన్నారు. వైసీపీ చెప్పిందంటే, తప్పకుండా చేస్తుందనే నమ్మకం ప్రజల్లో ఉందని అదే మళ్ళీ పార్టీని అధికారంలోకి తెస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ ఇన్చార్జి పి.నరేన్ రామాంజులు రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలపరుస్తామని యువజన విభాగంలో యువకులతో కలిసి పార్టీని ముందుకు నడుస్తామని వారు పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ని కలిసిన టీడీపీ నాయకులు రితేష్ రెడ్డి



కాశినాయన మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు హెచ్ఆర్డీఏ మంత్రివర్యులు నారా లోకేష్ సూచనలతో టీడీపీ బద్వేల్ సమన్వయ కర్త రితేష్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర అటవీ శాఖ మంత్రివర్యులు భూపేంద్ర యాదవ్‌ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన కాశీనాయన ఆలయ నిర్మాణాల కూల్చివేత ఘటన గురించి రితేష్ రెడ్డి కేంద్ర మంత్రి వివరించి. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచు కుని, ఫారెస్ట్ క్లియరెన్స్ అనుమతులు ఇచ్చి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కేంద్ర మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్ ఆలయ సమస్య తీవ్రతను అర్థం చేసుకుని, సానుకూలంగా స్పందించి త్వరలోనే దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తామని టిడిపి బద్వేల్ సమన్వయకర్త రితేష్ రెడ్డి కి తెలిపారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపీ పురందేశ్వరి జమ్మల మడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి జమ్మలమడుగు నియోజక వర్గ టీడీపీ సమన్వయ కర్త భూపేష్ రెడ్డి, శశిభూషణ్ రెడ్డి సింగారెడ్డి, ఆర్ఎస్ఎస్ విహెచ్‌పి పెద్దలు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు - కుంకుమార్చనలో మహిళలు

## మూడవరోజు పూజా కార్యక్రమంలో - పుత్తా కుటుంబ సభ్యులు

## నేడు కళ్యాణోత్సవం - బండలాగుడు పోటీలు..





**వల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నాలుగవ రోజు ఘనంగా నిర్వహించారు, గురువారం కుంకుమార్చనలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సతీమణి సరళమ్మ, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి సతీమణి చైతన్య రెడ్డి, పుత్తా రామచంద్రారెడ్డి సతీమణితో పాటు యువ నాయకులు పుత్తా సాయి నరసింహారెడ్డిలు పాల్గొన్నారు, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి వేద పండితులు వేదమంత్రోచనాలు మధ్య పూజలు నిర్వహించారు. ఉదయం నవగ్రహ జపం, గణపతి హొమం, లక్ష్మి పూజా, కుంకుమార్చనలో పుత్తా కుటుంభ సభ్యులు పాల్గొన్నారు. ప్రభాత పూజ, మూలమంత్ర జపం, నవగ్రహ జపం, గణపతి హొమం, శ్రీసూక్తం, పురుషసూక్తం, నారాయణ సూక్త హొమాలు, శ్రీ లక్ష్మీనృసింహ మంత్ర సంపుటిత సుదర్శన హొమం నిర్వహించారు. సాయంత్రం చతు:స్థానార్ఛనము, నృసింహ సహస్రనామ హొమము, పూర్ణాహుతి, శాత్తుమొర, సుహాసినిలతో లక్ష్మీపూజ, కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు సామూహిక లక్ష్మీపూజలో పాల్గొన్నారు. రాత్రి తాళం భజన పోటీలు నిర్వహించారు.

**నేడు కళ్యాణోత్సవం, బండలాగుడు పోటీలు:**

మాచిరెడ్డిపల్లెలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నేడు శుక్రవారం లక్ష్మీ నరసింహ స్వామికి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే వృషభరాజముల చేత బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కృపకు లోను కావాలని కోరారు..

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ తనయుడు ఆదిత్య రెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలో రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి కుమారుడు, వైఎస్ఆర్సిపి యువనేత ఆదిత్య రెడ్డి, మరియు కలసపాడు మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ, ముస్లిం, క్రైస్తవ, సోదరులు అందరూ ఆయా పండుగలలో కలిసిమెలసి భుజించడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. అన్న తమ్ముళ్ల వల్లే కలిసిమెలిసి రానున్న నవ సమాజ నిర్మాణ స్థాపనకు పునాది వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల వైఎస్ఆర్సిపి నాయకులు, సుధా రామకృష్ణారెడ్డి అంకన గురువు రెడ్డి, జిల్లా వైఎస్సార్సీపి ఆక్టివేట్ నెంబర్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్, సుదర్శన్, నారాయణ, వైస్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి, రాంబాబు, వైస్ సర్పంచ్ వీరారెడ్డి , షరీఫ్', దాల్మియా సిమెంట్ ప్రోపరేటర్, వెంకట్రామిరెడ్డి, తెల్ల గల బాలుడు, నియోజకవర్గ ఐటీ వింగ్ ప్రెసిడెంట్, మధుసూదన్ రెడ్డి ,కడప జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు. చాపటి సాయి నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి : సి.ఐ.



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** ద్విచక్ర వాహనదారుడు వాహనాల మీద తిరిగేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు అన్నారు. గురువారం కాశినాయన కలసపాడు కు మధ్యలో ఉన్న ఓబులాపురం వద్ద ఆయన పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ, రానున్న వేసవి కాలంలో గ్రామాలలో దొంగతనాలు జరగకుండా ప్రజల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో మీ ఓటీపీలు కానీ ఆధార్ కార్డు నెంబర్లు కానీ ఇతరులకు చెప్పకూడదని అన్నారు. వాహనాలలో ప్రయాణం చేస్తున్న వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాశి నాయన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హౌసింగ్ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :**

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన -1 పథకం క్రింద అసంపూర్తిగా నిలిచిన గృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందించనున్నట్లు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. గురువారం సభాభవనములో పీ4 కార్యక్రమములో భాగంగా జరిగిన సమీక్షలో కలెక్టర్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఎస్సీ, బీసీలకు రూ. 50 వేలు, ఎస్టీ లకు రూ.75 వేలు వంతున 25,000 మంది గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ పథకం క్రింద మంజూరై నిర్మాణంలో ఉన్న ఇండ్లకు గ్రామ మరియు వార్డు సచివాలయ సిబ్బంది, గృహ నిర్మాణ ఇంజనీరింగ్ సిబ్బంది ఈ నెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఇళ్ల నిర్మాణాల వద్దకు వెళ్ళి యాప్ ద్వారా ఫోటోలు తీసి హౌసింగ్ వెబ్ సైటులో అప్లోడు చేస్తారని తెలిపారు.ఈ నెల 20వ తేదీ నుండి గ్రామ మరియు వార్డు సచివాలయ సిబ్బంది, గృహ నిర్మాణ ఇంజనీరింగ్ సిబ్బంది ఎఫ్ టీ ఓ లు జనరేట్ చెయ్యడము ద్వారా లబ్ధి దారులకు స్టేజ్‌ల ప్రకారం లబ్ధి చేకూరతుంది. జిల్లా అధికారులను, ఎంపీడీఓ లను, మున్సిపల్ కమిషనర్ లను ఈ పథకం పూర్తి స్థాయిలో అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి గృహాలు పూర్తి చేయాలని సంభదిత ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు గృహ నిర్మాణ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# కనుమరుగవుతున్న నువ్వుల పంట...!!



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గ మండలలో ఒకప్పుడు ఉన్న ప్రతి రైతు ఎంతో కొంత ఇంటి అవసరాల కోసం నువ్వుల పంట సాగు చేసేవారు.అలా నువ్వుల పంటను సాగు చేసిన తర్వాత పంట చేతికి వచ్చిన అనంతరం ఇంటి అవసరాల కోసం మూడు నాలుగు గానుగకల నువ్వులను పప్పు చేసి పప్పు నూనె ఆడించేవారు.అలా ఆడించిన నూనె కొత్త ఆవకాయ,మాగాయి వంటి వాటిల్లో వినియోగిస్తూ మిగిలిన నూనెను ఇంటి అవసరాలకు వినియోగించే వారు.ఆనాడు ఈ విధానం ఎంతో ఆరోగ్యకరంగా ప్రజలకు ఉపయోగపడేది.కల్తీ లేకుండా స్వచ్ఛంగా వారు పండించిన పంటను వారే ఆడించుకొని ఇంటి అవసరాలకు వినియోగించుకోవడం వారికి సైతం కొంత తృప్తిగా ఉండేదని కొందరు చెబుతున్నారు.సంక్రాంతికి, ఉగాది వివిధ పండుగలకి వినియోగించే పిండి పంటల్లోనూ నువ్వుల పప్పుతో వివిధ రకాల పిండి వంటలను తయారు చేసేవారు.నాగుల చవితి, ఉగాది పండుగకు తయారు చేసే చిమ్మి సైతం ఇంటి అవసరాల కోసం ఎక్కువగా బెల్లం నువ్వు పప్పుతో చిమ్మి చేసి రెండు మూడు నెలల పాటు నిల్వ చేసుకొని తింటుండేవారని, ఆరోగ్యంగా ఎంతో ఉపయోగపడుతుందో పాటు శరీరానికి ఎంతో దృఢత్వం ఉండేదని పెద్దలు చెబుతున్నారు.అంతే కాకుండా బంధువులకు చిమ్మి ఇవ్వడంతో పాటు టీ, కాఫీలతో గౌరవించే వారిని ఇంకొందరు పేర్కొంటున్నారు.ఇలా నువ్వుల పంట గురించి ఎంత చెప్పుకున్న తక్కువే మరి. మైలవరం మండలంలో పండించే నువ్వుల పంట కనుమరుగై పోతుందని చెప్పక తప్పదు.గురువారం నేటి దినపత్రిక సూర్య పత్రిక విలేకరి మైలవరం మండలంలో దోడియం గ్రామం వెళ్ళినప్పుడు ఒక రైతు ఈపంటను మరిచిపోకుండా సాగు చేసిన దృశ్యం కనిపించింది.ఈ చిత్రాన్ని చూసిన సూర్య పత్రిక విలేకరి మరోసారి ఈ పంట గురించి తెలియజేయాలని ఆలోచనకు రూపమే ఈ కథనం. ఎవరికి వారు పంట సాగు చేసుకుని వినియోగిస్తే ఆరోగ్యం కూడా బాగుంటుందని ఆశించవచ్చు. ఈ పంట ఇలా కనుమరుగైతే భవిష్యత్తులో నువ్వుల పంట ఎలా ఉంటుందనేది పుస్తకాలలో చూడవలసిందే మరి...!!

## మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయలమార్కెట్ గేట్, పొట్టేళ్ల . మేకల సంత దక్కించుకున్న గుత్తేదారులు..




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పురపాలక సంఘం నందు 2025-26 సం.రం నకు సంబందించి కూరగా యల మార్కెట్ గేట్, పొట్టేళ్ల, మేకల సంతతో పాటు మాం సం, చేపల మార్కెట్‌లకు సంబంధించి ఈ రోజు సాయంత్రం 04:00 గం.లకు పురపాలక కార్యాలయంలోని సభా భవనంనందు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం ఏర్పాటు చేశారు. మున్సిపా లిటీ పరిధిలో పలు రకాల వేలంపాకం తగ్గించుకునేందుకు గుత్తేదా రులు పోటీ పడగా కూరగాయల మార్కెట్ గేటుకు వసూలు చేసు కునేందుకు గుత్తేదారుడు అశోక్ 1903000 సొంతం చేసుకున్నాడు అదేవిధంగాపొట్టేళ్ల మరియు మేకల సంతకి సంబంధించి వసూలు చేసుకునేందుకు ఓబుల్ రెడ్డి అనేగుత్తేదారుడు162000 రూపాయలతో వేలం పాట పాడి దక్కించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు, మాంసం,చేపల మార్కెట్ వేలం పాడేందుకు గుతికేదారులుఎవరు ఆసక్తి చూపనందున వాయిదా వేసి మరల 19:03:2025 తేదీన మాంసం,చేపల మార్కెట్ వేలంపాట నిర్వహిస్తామన్నారు. వివరాల కొరకు మునిసిపల్ ఆఫీసు నోటీస్ బోర్డు నందు , పోస్ట్ ఆఫీస్ నోటిసు బోర్డు నందు,తహశీల్దార్ నోటీస్ బోర్డు నందు వివరాలు వుంచడం జరుగుతుంది. ఆసక్తి గల వారు పాల్గొన వచ్చును అని ఆయన తెలిపారు.

# రంజాన్ తోఫా కోసం ఎదురుచూపులు...




**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలుకు గత టిడిపి ప్రభుత్వ హయాంలో నిత్యవసర సరుకులతో కూడిన రంజాన్ తోపాను అందించి ముస్లిం మైనార్టీలు కు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రంజాన్ తోఫాను అందించి ముస్లిం మైనార్టీల మన్ననలను పొందారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ముస్లిం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప,వారికి రంజాన్ తోపాని అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందింది.దానితో వైసిపి ప్రభుత్వం పై ముస్లిం మైనార్టీలు ఆగ్రహం వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. తిరిగి మరలా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విషయంలో అన్ని వర్గాలతో పాటు ముస్లిం మైనార్టీలు కూడా కీలక పాత్ర పోషించారు. ముస్లింలను అన్ని విధాలుగా గుర్తించేది తెలుగుదేశం పార్టీయే అని గ్రహించి టిడిపి అధికారంలోకి తీసుకువచ్చారు. ప్రస్తుత టిడిపి ప్రభుత్వం మరల ముస్లిం మైనారిటీలు ఉపయోగార్థం రంజాన్ తోపాను అందించాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# పోరాటమే మా పార్టీ విధానం

## వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి




**కడప - మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక ప్రభంజనం. పోరాటాల నుండి పుట్టిన పార్టీ. పోరాటమే వైసీపీ విధానమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన కడపలో మీడియాతో మాట్లాడుతూ..9సంవత్సరాలు అధికారంలో లేకపోయినా పార్టీని వైఎస్ జగన్ నిలబెట్టడమే చాలా గొప్ప విషయం. చిరంజీవి రెండేళ్లకే ప్రజారాజ్యం పార్టీ అమ్ముకున్నాడు. వైసీపీ 54 శాతం ఓట్లతో అధికారం లోనికి రావడం చాలా గొప్ప విషయం. మేనిఫెస్టోను ఖురాన్, భగవద్గీత, బైబిల్ గా భావించిన పార్టీ వైసీపీ. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైయస్ జగన్ ది. అన్ని వర్గాల ప్రజలకు ఇంటి వద్దకు సంక్షేమ పథకాలను అందించిన ఏకైక నేత వైయస్ జగన్ అని చెప్పారు. చంద్రబాబు పేరు చెప్పగానే ఒక్క సంక్షేమ పథకమైన గుర్తు వస్తుందా.. అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో తిరిగి వైసిపి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.